అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
మంగళవారం 21, జనవరి 2025 | సంపుటి :02 | సంచిక :295 | పేజీలు :06

## కాళేశ్వరుడి సన్నిధిలో...
# రాజకీయం..!



- వివాదస్పదమవుతున్న వరుస పరిణామాలు
- మధుప్రియ సాంగ్ చుట్టూ నెలకొన్న వివాదం
- మాకు తెలియకుండానే జరిగిందన్న ఈవో
- అధికారులు,సిబ్బంది, అర్చకుల మధ్య విబేధాలు.
- ఆధిపత్యం కోసం అక్కడి లీడర్ల ప్రయత్నాలు

05



# ఈటల ఆగ్రహం

- రియల్ ఎస్టేట్ ఏజెంట్‌పై చేయి చేసుకున్న ఎంపీ
- పేదలపై దౌర్జన్యం చేస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరిక
- కొందరు బ్రోకర్లకు అధికారులు కొమ్ము కాస్తున్నారని ఫైర్
- మల్కాజ్‌గిరి జిల్లా ఏకశిలనగర్‌లో ఘటన

06

# తుపాకుల మోత



### పోరుదారిలో నేలకొరుగుతున్న మావోయిస్టు అగ్రనేతలు

- ఓరుగల్లులో వారికి వరుసగా ఎదురు దెబ్బలు
- ఎన్‌కౌంటర్లలో మృత్యువాతపడుతున్న కీలక నేతలు
- పీపుల్స్‌వార్ ఉద్యమానికి ఒకప్పుడు కేంద్ర బిందువు
- క్రమంగా పట్టుకోల్పోతున్న ప్రయోగశాల !
- ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మోడెం బాలకృష్ణ మృతి !
- కేంద్ర కమిటీ సభ్యుడిగా కీలక బాధ్యతలు
- ఇప్పటికీ పార్టీలో కీలకంగా పలువురు నేతలు !

02



ఒకనాడు పీపుల్స్‌వార్ ఉద్యమానికి, కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లా వరుస ఎదురు దెబ్బలతో క్రమంగా తన పట్టు కోల్పోతోంది. విప్లవ భావాలతో దశాబ్దాల కింద అడవిబాట పట్టిన వారిలో ఒక్కొక్కరూ నేలకొరుగుతున్నారు. కీలక నేతలు అనారోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులు, వయోభారం కారణంగా తనువు చాలిస్తుంటే, మరికొందరు కాల్పుల్లో మరణిస్తున్నారు. తాజాగా మంగళవారం ఛత్తీస్‌గఢ్ - ఒడిషా సరిహద్దులో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడెం బాలకృష్ణ అలియాస్ మనోజ్ మృతి చెందాడన్న వార్త జిల్లాలో కలకలం రేపింది. అయితే వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నా, ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు నేతలు ఇప్పటికీ మావోయిస్టు పార్టీలో కీలకంగా పనిచేస్తున్నారు. పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

# కర్ణాటకకు 9 మంది మంత్రులు

### బెళగావిలో సంవిధాన్ బచావో ర్యాలీకి హాజరు

03



# గ్రామసభలుషురూ..

- నేటి నుంచి 24 వరకు నిర్వహణ
- నాలుగు రోజులపాటు కొత్తగా దరఖాస్తుల స్వీకరణ

04






# పైసా'వేటు'సైన్యం

### రూపాలపల్లిలో ఆమ్దాని రుబాబు!

- అత్యంత నమ్మకస్తులతో ఓ టీము నిర్మాణం. ఆ బృందానికి ఎన్ ఫోర్స్ మెంట్ బాధ్యతలు
- టీముకు ఓ కారు. ఇందులో సభ్యులుగా హోంగార్డు, అసిస్టెంట్, డ్రైవర్.
- కలెక్షన్ కోసం పక్కాగా ప్లాన్ ఏ, ప్లాన్ బీ విధానాల అమలు

06

రవాణా శాఖలో తన ప్రత్యేకతను చాటుతున్న ఆయన కలెక్షన్ల కోసం ఓ పైసా'వేటు' సైన్యం నిర్మించుకున్నారు. అత్యంత నమ్మకస్తులతో ఏర్పాటు చేసుకున్న ఈ టీముకు స్పెషల్ గా ఎన్ ఫోర్స్ మెంట్ బాధ్యతలు అప్పగించారు. వసూళ్లలో టార్గెట్ ను అధిగమించటానికి ప్లాన్ ఏ, ప్లాన్ బీ పద్ధతులను అవలంబించాలని చెప్పారు. ఇందుకోసం ఈ టీముకు ఓ కారు సమకూర్చారు. టీములో హోంగార్డు ఒక సభ్యుడు. మరొకరు ఆమ్దాని అసిస్టెంట్. ఇంకొకరు డ్రైవర్. ఇలా కొందరితో కూడిన ఆమ్దాని టీము జిల్లాలో రహదారులపై కలెక్షన్ లక్ష్యంగా పనిచేస్తుంది. ప్లాన్ ఏ లో భాగంగా టీము ముందుగా ఇసుక రవాణా చేస్తున్న లారీల యజమానులతో నెలవారీ మామూళ్ల కోసం చర్చలు జరుపుతుంది. అవగాహన కుదిరితే సదరు యజమానుల నుంచి నెల నెల ఫిక్స్‌డ్ అమౌంట్ వసూలు చేస్తుంది. నెలవారి మామూలు ఇవ్వటానికి అంగీకరించని ఓనర్లపై ప్లాన్ బీ ప్రయోగిస్తుంది. ఆ ఓనర్ల లారీలను ఇసుకతో వెళ్తున్నప్పుడు జిల్లాలో ఆపి ఆమ్దాని కోర్టులోకి పంపిస్తుంది. ఇంకేముంది డీల్ కుదిరితే ఒక నెలలో వచ్చే మామూలును ఆయన ఒకే రోజు వసూలు చేసి కేసు లేకుండా వదిలేస్తూ తన నుంచి ఎవరు తప్పించుకోలేరని చెబుతున్నారు. కరప్షన్ లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి సవాల్ లా తన విధానాలను అనుసరిస్తున్న ఈయన వసూళ్లు తాజాగా పెట్రోల్ బంక్ లు, కిరాణా షాపులు, చిన్న చిన్న హోటళ్లు కేరాఫ్ గా జరుగుతున్నట్లు తెలిసింది. - అక్షరదర్బార్, వరంగల్

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

### ఛత్తీస్‌గఢ్- ఒడిషా బార్డర్ లో

# తుపాకుల మోత

## పోరు దారిలో నేలకొరుగుతున్న మావోయిస్టు అగ్రనేతలు

- ఓరుగల్లులో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు
- ఎన్‌కౌంటర్లలో మృత్యువాత పడుతున్న కీలక నేతలు
- పీపుల్స్‌వార్ ఉద్యమానికి ఒకప్పుడు కేంద్ర బిందువు
- క్రమంగా పట్టుకోల్పోతున్న ప్రయోగశాల !
- ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మోడెం బాలకృష్ణ మృతి !
- కేంద్ర కమిటీ సభ్యుడిగా కీలక బాధ్యతలు
- ఇప్పటికీ పార్టీలో కీలకంగా పలువురు నేతలు !

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఒకనాడు పీపుల్స్‌వార్ ఉద్యమానికి, కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఉమ్మడి వరంగల్ జిల్లా వరుస ఎదురు దెబ్బలతో క్రమంగా తన పట్టు కోల్పోతోంది. విప్లవ భావాలతో దశాబ్దాల కింద అడవిబాట పట్టిన వారిలో ఒక్కొక్కరూ నేలకొరుగుతున్నారు. కీలక నేతలు అనారోగ్యం, దీర్ఘకాలిక వ్యాధులు, వయోభారం కారణంగా తనువు చాలిస్తుంటే, మరికొందరు కాల్పుల్లో మరణిస్తున్నారు. తాజాగా మంగళవారం ఛత్తీస్‌గఢ్ – ఒడిషా సరిహద్దులో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మోడెం బాలకృష్ణ అలియాస్ మనోజ్ మృతి చెందాడన్న వార్త జిల్లాలో కలకలం రేపింది. అయితే వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నా, ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు నేతలు ఇప్పటికీ మావోయిస్టు పార్టీలో కీలకంగా పనిచేస్తున్నారు. పోలీసులకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నారు.

### ఇప్పటికీ 27 మంది..!

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధికి చెందిన వారు దాదాపు 18 మంది, భూపాలపల్లి జిల్లాకు చెందిన నలుగురు, ములుగు జిల్లాకు చెందిన ఐదుగురు ఉమ్మడి జిల్లా నుంచి మొత్తంగా మావోయిస్టు పార్టీలో 27 మంది పని చేస్తున్నట్లు సమాచారం. జయశంకర్ భూపాలపల్లికి చెందిన గాజర్ల రవి అలియాస్ గణేష్ సెంట్రల్ కమిటీ మెంబర్‌గా పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయనతోపాటు కందగట్ల యాదగిరి (హన్మకొండ), ముప్పిడి సాంబయ్య (హన్మకొండ) స్టేట్ కమిటీ మెంబర్‌గా కొనసాగుతున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారు. వీరితోపాటు జోనల్ కమిటీలో పలువురు పనిచేస్తున్నట్లు సమాచారం.

### వరుస ఎన్ కౌంటర్లు..

- 2024 ఏప్రిల్ 16న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగె గ్రామానికి చెందిన సిరిపెల్లి సుధాకర్ అలియాస్ మురళి అలియాస్ శంకర్‌రావు మరణించారు. ఆయన భార్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రంజిత సైతం ప్రాణాలు కోల్పోయారు.
- ఏప్రిల్ 30న ఛత్తీస్‌గఢ్ లోని అబూజ్‌మఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన కేశవేని రవి అలియాస్ వినయ్ మృతిచెందారు.
- జూలై 25న ములుగు , భద్రాద్రి జిల్లాల గుండాల, తాడ్వాయి మండలాల సరిహద్దుల్లోని దామెరతోగు కొరకగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలానికి చెందిన మావోయిస్టు అశోక్ అలియాస్ విజేందర్ మృతి చెందాడు.
- సెప్టెంబర్ 5న కాజీపేట మండలం టేకులగూడానికి చెందిన మావోయిస్టు కీలక నేత మాచర్ల యేసోబు అలియాస్ ఎల్లన్న అలియాస్ జగన్ అలియాస్ రణదేవ్ దాదా దంతెవాడ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్లో నేలకొరిగారు. గతంలోనూ పలువురు మావోయిస్టు పార్టీ కీలక నేతలు ఎన్‌కౌంటర్లలో నేలకొరిగిన సంగతి తెలిసిందే.

### భద్రంగానే బడే చొక్కారావు..

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్ శివారులో ఈనెల 16న జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో తాడ్వాయి మండలం కాల్వపల్లికి చెందిన మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దామోదర్ (దాదా) అలియాస్ బడే చొక్కారావు మృతి విషయంపై ఉత్కంఠకు తెరపడింది. దామోదర్ ఎన్‌కౌంటర్ విషయం రోజుకో మలుపు తిరగుతూ వచ్చి చివరకు ఆయన భద్రంగానే ఉన్నట్టు కుటుంబ సభ్యులకు సమాచారం అందినట్లు తెలిసింది. కాగా ఆయన కాంకేర్ శివారు అటవీ ప్రాం తంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గాయపడినట్టు సమాచారం. నాలుగు అంచెల భద్రత కలిగిన దామోదర్ ప్రాణాలతో బయటపడి ప్రస్తుతం సురక్షితంగా ఉన్నట్టు తెలుస్తున్నది. దీంతో నాలుగు రోజులుగా ములుగు జిల్లాతోపాటు తెలుగు రాష్ట్రాల్లో దామోదర్ మృతిపై వచ్చిన వదంతులు అవాస్తవమని తేలాయి. తాను సురక్షితంగానే ఉన్నట్టు దామోదర్ తన అనుచరుల ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసినట్టు తెలిసింది.



ఎన్ కౌంటర్ లో మరణించిన మావోయిస్టులు

### ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్

ఛత్తీస్‌గఢ్– ఒడిశా సరిహద్దులో జరిగిన భారీ ఎన్కౌంటర్లో 20 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇప్పటి వరకు 16 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు రాయ్పూర్ జోన్ ఐజీ అమ్రేశ్ మిశ్ర వెల్లడించారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడలో ఛత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి ప్రత్యేక ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. నిఘా వర్గాల సమాచారం ఆధారంగా జనవరి 19 రాత్రి ఈ ఆపరేషన్ ప్రారంభించారు. జిల్లా రిజర్వ్ గార్డ్ (DRG), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (CRPF), ఛత్తీస్‌గఢ్ CoBRA, ఒడిశా స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ (SOG), భద్రతా సిబ్బంది ఆపరేషన్‌లో పాల్గొన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు మృతిచెందినట్లు సమాచారం. ఏపీకి చెందిన కేంద్ర కమిటీ సభ్యులు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డితోపాటు వరంగల్ జిల్లాకు చెందిన మోడెం బాలకృష్ణ అలియాస్ మనోజ్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

### నక్సలిజానికి మరో బలమైన దెబ్బ

ఒడిశా–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో భారీ సంఖ్యలో నక్సల్స్ హతమవ్వడం నక్సలిజానికి మరో గట్టి దెబ్బగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అభివర్ణించారు. "నక్సలిజానికి మరో దెబ్బ. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించడంలో మన భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. సీఆర్‌పీఎఫ్, ఎస్ఓజీ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పోలీసులు ఒడిశా–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో 14 మంది నక్సలైట్లను మట్టుబెట్టారు" అని ఎక్స్లో పోస్ట్ పెట్టారు.

---

# అర్హులకు పథకాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షర దర్బార్ నల్లబెల్లి : అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. మంగళవారం నాలుగు పథకాల అమలుపై నల్లబెల్లి మండలం రేలకుంట, అర్షనపల్లిలో గ్రామసభలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పీ సీఈవో రాంరెడ్డి హాజరై ప్రజల సమక్షంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ ఇది నిరంతర ప్రక్రియ, జాబితాలో పేరు నమోదు కానివారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలే కాకుండా గ్రామ సమస్యలపై దరఖాస్తు చేసినట్లయితే అట్టి దరఖాస్తులు కూడా స్వీకరించి రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమాల్లో తహశీల్దార్ కృష్ణ, మండల ప్రత్యేక అధికారి సీపీఓ గోవిందరాజన్, నర్సంపేట ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ జోనా, సర్పంచ్ శ్రీదేవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, పంచాయితీ సెక్రటరీలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.




గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

# అర్హుల ఎంపికకే గ్రామ సభలు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి అర్హులను ఎంపిక చేసేందుకు ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం చిట్యాల మండలం చల్లగరిగ, రేగొండ మండలం సుల్తాన్ పూర్, గణపురం మండలం కర్కపల్లిలో జరిగిన గ్రామసభల్లో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న నాలుగేళ్ల సమయంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అదే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పథకాలు అమలు నిరంతర ప్రక్రియనని ప్రజల ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారులు చిన్నయ్య, డాక్టర్ కుమారస్వామి, తహసిల్దార్లు హేమ, సత్యనారాయణ స్వామి, ఎంపీడీవోలు వెంకటేశ్వర్లు, భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్లు కిష్టన్న, శ్రీదేవి, సింగిల్ విండో చైర్మన్ విజ్జనరావు తదితరులు పాల్గొన్నారు.


గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర



సభలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

# రసాభాసగా మల్లక్కపేట గ్రామసభ


- అర్హులకు ఇల్లు రాలేదని గొడవ
- ఇందిరమ్మ కమిటీలపై అసహనం

అక్షర దర్బార్, పరకాల : పరకాల మండలంలో మలక్కపేట, అలియాబాద్, హైబోత్ పల్లి ,లక్ష్మిపురం గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. మల్లక్కపేట గ్రామంలో అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితా చదువుతుండగా ఒక్కసారిగా ప్రజలు అధికారులపై తిరగబడి నిరసనకు దిగారు. మండలంలోని అలియాబాద్ గ్రామంలో 125 ఇండ్లకు గ్రామస్తులు అర్జీ పెట్టుకోగా అందులో నిజమైన పేదలకు 70 ఇల్లు రాకుండా వరంగల్, హైదరాబాద్ నగరాల్లో ఉంటున్న వారి పేర్లు జాబితాలో ఉన్నాయని గ్రామానికి చెందిన నిజమైన పేదలకు అన్యాయం జరిగిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# అర్హులకు పథకాలు అందేలా చూస్తాం

## పరకాల మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని 5,6,7,8,18,19,20 వార్డులకు మంగళవారం సభలు నిర్వహించగా ముఖ్య అతిథులుగా పరకాల మున్సిపల్ కమిషనర్ సుష్మ, చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి , కౌన్సిలర్స్ దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, గొర్రె స్రవంతి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న కమిషనర్, వైస్ చైర్మన్

# గీత కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి గ్రామీణ మండలం ఎస్.యం కొత్తపల్లి గ్రామ శివారులోని సోలిపేట తాటి వనం (కల్లు మండువా) వద్ద మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 82 మంది కల్లు గీత కార్మికులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాటమయ్య రక్షణ కిట్లని అందజేశారు. కిట్‌లో మొత్తం ఆరు పరికరాలు ఉంటాయని, తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్, లెగ్ లూప్ వంటివి వేర్వేరుగా ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. కిట్ ను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


కాటమయ్య కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర

# కర్ణాటకకు 9 మంది తెలంగాణ మంత్రులు

## బెళగావిలో సంవిధాన్ బచావో ర్యాలీకి హాజరు

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బిజీ టూర్లు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు దావోస్ పర్యటనలో బిజీబిజీగా గడుపుతున్నారు. ఆయన వెంట ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సైతం వెళ్లారు. ఇదిలాఉండగా పొరుగు రాష్ట్రం కర్ణాటకకు రాష్ట్రానికి చెందిన 9 మంది మంత్రులు ప్రత్యేక విమానంలో బయలు దేరి వెళ్లారు. బెళగావిలో జరుగుతున్న సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్నారు. బెలగావిలో జరుగుతున్న జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సమావేశం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఎంపీ ప్రియాంక గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కలిశారు.



# నలుగురు సీఐల బదిలీ

అక్షరదర్బార్, హన్మకొండ : మల్టీ జోన్ 1 పరిధిలో పనిచేస్తున్న నలుగురు సీఐలను బదిలీ చేస్తూ ఐజీ చంద్రశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న జీడి సూర్యప్రకాశ్‌ను మహబూబాబాద్ జిల్లా గూడూరు సర్కిల్‌కు బదిలీ చేశారు. అలాగే గూడూరులో పనిచేస్తున్న కోట బాపురావును ఐజీపీ ఆఫీస్‌లో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు. వెయిటింగ్‌లో ఉన్న బర్పాటి రమేష్ ను భద్రాచలం టౌన్ సీహెచ్ఓగా బదిలీ చేశారు. భద్రాచలం టౌన్ సీఐ సంజీవరావును ఐజీపీ ఆఫీస్‌లో రిపోర్టు చేయాలని పేర్కొన్నారు.


ఎమ్మెల్యేకు పూలమొక్కను అందిస్తున్న సీఐ గణేష్

# ఎమ్మెల్యేను కలిసిన తొర్రూరు సీఐ గణేష్

అక్షర దర్బార్, తొర్రూరు : తొర్రూరు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన తౌటం గణేష్ సోమవారం రాత్రి పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఈటలను కలిసిన బీజేపీ శ్రేణులు

అక్షర దర్బార్,తొర్రూరు : మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, మాజీమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ ను మంగళవారం తొర్రూరు బీజేపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకుడు గిరికత్తుల వెంకన్న, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, తొర్రూరు రూరల్ మండల ప్రధాన కార్యదర్శి దేవరకొండ విష్ణువర్ధన్ చారి ఉన్నారు.





# బాయర్ వయెగో క్షేత్ర ప్రదర్శన

అక్షర దర్బార్, పరకాల : పరకాల నియోజకవర్గం నడికూడ మండలంలోని ధర్మారం గ్రామ శివారులో రామ కృష్ణాపూర్ గ్రామ మాజీ సర్పంచి పెండ్లి రాజు 12 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో మొగి పురుగు ఉధృతంగా ఆశించడంతో బాయర్ కంపనీ వారి వయెగో మందును పిచికారి చేయడంతో మొగిపురుగును సమర్థవంతంగా నివారిస్తూ వరి పైరు పచ్చగా ఏపుగా పెరిగి ఆరోగ్యవంతమైన పిలకలతో చూడముచ్చటగా ఉందని ఈ వరి పంట క్షేత్రమును చూసిన వివిధ గ్రామాల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మందు పని చేసే విధానం గురించి బాయర్ కంపెనీ ప్రతినిధి సీసీమ్ శివేష్ కుమార్ రెడ్డి రైతు సోదరులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల పరిధిలోని గ్రామాల రైతులు, కంపెనీ ప్రతినిధులు మండల కిరణ్, పిల్లెల శివసాయి, రేవంత్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.





గ్రామసభలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, రామచంద్రునాయక్

# గ్రామ సభలు షురూ..

- నేటి నుంచి 24 వరకు నిర్వహణ
- నాలుగు రోజులపాటు కొత్తగా దరఖాస్తుల స్వీకరణ
- పథకాల లబ్ధిదారుల ప్రకటన
- లిస్టులో పేరు లేదంటూ పలుచోట్ల ఆశావహుల ఆందోళన
- తుది జాబితా కలెక్టర్లకు నివేదన
- చివరగా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో ఎంపిక
- 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు ప్రారంభమయ్యాయి. ఈనెల 21 నుంచి 24 వరకు కొనసాగనున్నాయి. తొలిరోజు మంగళవారం సమావేశాలకు ఎమ్మెల్యేలు, స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులతోపాటు ప్రజలు భారీగా తరలివచ్చారు. పలు గ్రామాల్లో లిస్టులో తమ పేరు లేకపోవడంపై ఆశావహులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ అధికారులను నిలదీశారు. దీంతో ఇది ఫైనల్ లిస్ట్ కాదని, మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు సర్దిచెప్పే ప్రయత్నం చేయగా శాంతించారు.

గ్రామాల్లో ఇప్పటికే అధికారులు లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించిన సంగతి తెలిసిందే. అయితే గ్రామసభల్లో పేర్లను ప్రకటించి ప్రజాభిప్రాయంతో ఆమోదించనున్నారు. అనంతరం తుది జాబితాను కలెక్టర్లకు నివేదించనున్నారు. అలాగే దరఖాస్తు చేసుకోని వారి నుంచి కొత్తగా అప్లికేషన్లను స్వీకరించనున్నారు. చివరగా ఇన్చార్జి మంత్రి ఆమోదంతో అర్హులకు పథకాలు అందించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

### డబ్బులు అడిగితే ఫోన్ చేయండి : ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ జిల్లా ఇల్లంద గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని, రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు. రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు. గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా ఇస్తామన్నారు. గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12 వేలు అందజేస్తామని అన్నారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు అడిగిన టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు.

### అపోహలొద్దు : నాయిని రాజేందర్ రెడ్డి

అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని, అధికారులు సమన్వయంతో లబ్దిదారులను ఎంపిక చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 11, 47, 61వ డివిజన్లలో నిర్వహించిన వార్డు సభకు నాయిని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సంక్షేమ పథకాలపై ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి నాలుగు పథకాలను అమలు చేయబోతోందని అన్నారు. ఈ పథకాల వివరాలు  డివిజన్ ప్రజలకు తెలియచేసి మీ అభిప్రాయాలను సేకరించడానికి వార్డ్ సభలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డ్ లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేస్తామన్నారు. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నారు. భూమిలేని నిరుపేదలందరికీ సంవత్సరానికి రూ. 12 వేల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేస్తామని అన్నారు.

### అర్హులందరికీ సంక్షేమ ఫలాలు : డాక్టర్ రాంచందర్ నాయక్

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం గున్నేపల్లిలో గ్రామ సభకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. జనవరి 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహాలు, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు ప్రారంభించనుందన్నారు. జండాల తండా గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు.



వృద్ధురాలి నుంచి దరఖాస్తు తీసుకుంటున్న ఎమ్మెల్యే దొంతి

# సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- చేపలబండ గ్రామంలో గ్రామసభ

అక్షర దర్బార్, దుగ్గొండి/నల్లబెల్లి:  కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలపై అర్హులైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నాలుగు పథకాల అమలులో భాగంగా దుగ్గొండి మండలం చాపలబండ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు గ్రామసభల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి మండల ప్రత్యేక అధికారి సంగీతలక్ష్మి ఎంపీడీవో అరుంధతి తాసిల్దార్ రవిచంద్రారెడ్డి , వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నల్లబెల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే దొంతి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొత్తపెల్లి రవీంద్ర చారి,కొత్తపల్లి మొగిలి,కొత్తపల్లి రమణాచారి,మారేడు గుండా సదాచారి,మారేడు గుండా సురేందర్, గొట్టిముక్కుల నాగభూషణం, గొట్టిముక్కుల వెంకన్న, మాటూరి బ్రహ్మచారి, గొట్టిముక్కుల పెద్ద వెంకన్న, దుంపేటి రమణాచారి పొనుగోటి సత్యం,పొనుగోటి కృష్ణ చారి,ఉప్పునూతల రవి,కర్ణ కంటి నవీన్ లు ఉన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి,జిల్లా కార్యదర్శి మలోత్ రమేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనల అశోక్, ఇస్తారు శేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం సురేష్,ద్యగల కృష్ణ, ఎవ్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్,నాయకులు మాసంపల్లి అఖిల్,వడ్లూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# పథకాల పేరుతో రంగంలో దళారులు

అక్షర దర్బార్,శాయంపేట : ప్రభుత్వం కొత్త పథకం అమలుకు శ్రీకారం చుట్టిందంటే చాలు.. కొందరికి పంట పండినట్లే దరఖాస్తుల స్వీకరణ మొదల నుంచే ఆశావాహులను ఆకర్షించే  ప్రయత్నాలు ప్రారంభిస్తుంటారు. రాజకీయాల్లో చిన్నాచితక పనులు చేసుకుంటూ తిరుగుతుంటారు. నిత్యం ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు, ధర్పం ప్రదర్శించేందుకు దర్జాగా హంగు, ఆర్భాటాలు ప్రదర్శిస్తారు. ఎమ్మెల్యే మరియు అధికారులతో బాగా పరిచయం ఉందని మనం ఎంత అంటే అంత అని ఫలానా అధికారిని మనమే తీసుకొచ్చామని  ప్రచారం చేసుకుంటూ ఆదాయ మార్గాలుగా మార్చుకుంటున్నారు. అమాయక ప్రజలు పథకాల్లో లబ్ధి పొందాలని డబ్బులు సమర్పించి మోసపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పథకాల కోసం చోటా,మోటా మరియు బడా నాయకులు లబ్ధిదారుల నుంచి లక్షల్లో వసూలు చేశారు. అధికారులు అర్హుల ఎంపికలో తల మునకలై ఉండగా దళారులు వసూళ్లకు తెర లేపేందుకు సిద్ధమైనట్లు సమాచారం..

# విలేజ్ కేసముద్రం గ్రామసభలో రచ్చరచ్చ

- పథకాలకు అనర్హులను ఎంపిక చేశారంటూ అధికారులపై ప్రజల మండిపాటు

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండల వ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన గ్రామసభలు రసాబాసాగా కొనసాగాయి. అనేక చోట్ల ప్రజలు అధికారులపై స్థానిక నాయకులపై తిరగబడ్డారు. పథకాలకు అనర్హులను ఎంపిక చేశారని మండిపడ్డారు. మండలంలోని విలేజ్ కేసముద్రంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అనర్హులను ఎంపిక చేశారని ప్రజలు నిలదీశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. అసలైన పేదలకు న్యాయం దక్కట్లేదన్నారు. కొత్త పెన్షన్లు ఎక్కడపోయాయని అడిగారు. కొత్త రేషన్ కార్డులకు అనర్హులను ఎట్లా ఎంపిక చేస్తారని అధికారులను నిలదీశారు. ఆరు గ్యారెంటీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్లలు నిరుపేదలకు ఇవ్వాల్సింది పోయి.. కాంగ్రెస్ పార్టీకి అనుకువుగా ఉన్నవారిని, ఆ పార్టీ అనుచరులను ఎంపిక చేశారని ఆరోపించారు. దీంతో అధికారులు సభను వాయిదా వేసి వెనుతిరిగారు.



విలేజ్ కేసముద్రంలో అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్తులు

# ఆ అధికారి మాకొద్దు

### చర్లపల్లి గ్రామస్తుల నిరసన

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లిస్ట్ స్పెషల్ అధికారి చేతన్ రెడ్డి చదివి వినిపించారు. దీంతో మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి, గ్రామస్తులు నిరసనకు దిగారు. అర్హులైన పేదలకు ఇల్లు రాలేదని ఎంపీఓ, చర్లపల్లి స్పెషల్ అధికారి చేతన్ రెడ్డి అవినీతి వల్లే అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. తమ వినతిపత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి సంబంధించిన అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు.

### గొడవకు కేరాఫ్ చర్లపల్లి..

కాగా, చర్లపల్లి గ్రామంలో ఎటువంటి సంక్షేమ పథకాలు వచ్చినా అవినీతి జరుగుతోందని గ్రామానికి చెందిన పలువురు నాయకులు నిరసనకు దిగడం ఆ గ్రామంలో సర్వసాధారణమైపోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే హయాంలో పెన్షన్ ఇచ్చే సమయంలో సైతం ఇలాంటి గొడవే జరిగిందని వారు విమర్శిస్తున్నారు.

## కాళేశ్వరుడి సన్నిధిలో...

# రాజకీయం..!

- వివాదస్పదమవుతున్న వరుస పరిణామాలు
- మధుప్రియ సాంగ్ చుట్టూ నెలకొన్న వివాదం
- మాకు తెలియకుండానే జరిగిందన్న ఈవో
- అధికారులు,సిబ్బంది, అర్చకల మధ్య విబేధాలు.
- ఆధిపత్యం కోసం అక్కడి లీడర్ల ప్రయత్నాలు





అక్షర దర్బార్, కాటారంః దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో రాజకీయ క్రీనీడలు చుట్టుకున్నట్లుగా వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.దేవస్థానం వ్యవహారాల్లో అధికార పార్టీకి చెందిన కొందరు నాయకుల జోక్యం పెరుగుతుందన్నట్లుగా అక్కడి ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.దీంతో ఇటీవల కాలంలో కాళేశ్వర ముక్తీశ్వరాలయం నిత్యం వివాదాలకు నిలయంగా మారుతున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఓవైపు ఆలయ అధికారులు,కిందిస్థాయి సిబ్బంది, అర్చకుల మధ్య విభేధాలు బహిర్గతమైన ఘటనలు మమేకం.మొన్నా మధ్య దేవాస్థాన టెండర్ల విషయంలో అవకతవకలు జరిగినట్లుగా ఆరోపణలు రాగా రీటెండర్ వేసిన విషయం విధితమే. అంతేకాకుండా గోదావరికి వచ్చే భక్తుల వాహనాలకు టోల్ రుసుం టెండర్ ప్రక్రియను సైతం అడ్డదారి పట్టించి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లుగా ప్రతిపక్ష నాయకులు ప్రెస్ మీట్ పెట్టిన సంగతి సైతం అందరికీ తెలిసిందే.కాగా సింగర్ మధుప్రియ సోమవారం కాళేశ్వరాలయంలో పాట చిత్రీకరణ చేయడం పట్ల ప్రస్తుతం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### అసలేం జరిగిందంటే..

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ప్రాముఖ్యతను తెలుపుతూ ఓ పాటను కంపోజ్ చేసుకోగా సింగర్ మధుప్రియ పాడడంతో పాటు నటిస్తున్నట్లుగా సమాచారం.ఈ నేపథ్యంలో కాళేశ్వరం చేరుకున్న మధుప్రియతో పాటు సాంగ్ టీం మెంబర్స్ నిబంధనలకు విరుద్ధంగా గర్భగుడిలో పాటను చిత్రీకరించినట్లుగా తెలుస్తోంది.ఆ సమయంలో ఏకంగా గుడి తలుపులు మూసివేసి పాటను చిత్రీకరించుకోవడంతో గుడి తలుపులు మూసి తీయడమేంటని అక్కడున్న వారు చర్చకు తెరలేపారు.గర్భగుడిలో ఫోటోలు తీయడం నిషేధమని ఆలయంలో పెద్ద పెద్ద అక్షరాలతో బోర్డుపై రాసి ఉండగా షూటింగ్ విషయంలో మాత్రం ఎలా అనుమతులు ఇచ్చారంటూ అధికారులపై విమర్శలు వెల్లువెత్తగా ప్రస్తుతం ప్రైవేట్ సాంగ్ చిత్రీకరణ అంశం జిల్లా వ్యాప్తంగా హాట్ టాఫిక్ గా మారింది.

### ఆధిపత్య రాజకీయకోణమేనా..!

కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానంలో కుంభాభిషేకం,సరస్వతి పుష్కరాలు సమీపిస్తున్న వేళ దేవస్థానంలో చోటు చేసుకుంటున్న వరుస పరిణామాలు చర్చలకు దారితీస్తున్నాయి.ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం తో పాటు ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాళేశ్వరంపై ప్రత్యేక దృష్టి సారిండమే కాకుండా నిధులను సైతం కేటాయింపచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే సరస్వతీ పుష్కరాలకు రూ.25 కోట్లు నిధులను మంజూరు చేసిన ప్రభుత్వం పుష్కరాలను వైభవంగా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించుకుంటుంది. అయితే ఇక్కడే అసలు కథ మొదలయినట్లుగా తెలుస్తోంది. పుష్కరాలు సమీపిస్తున్న వేళ కాళేశ్వరాలయంపై ఆధిపత్యం చెలాయించడానికే అధికార,ప్రతిపక్ష పార్టీకి చెందిన లీడర్లు తమ స్వలాభం కోసం వివాదాలను సృష్టిస్తున్నట్లుగా పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దేవస్థాన వ్యవహారంలో కొందరు లీడర్లు తలదూర్చి చిన్న విషయాలను పెద్దగా చూపిస్తున్నారని ఈ క్రమంలో ఆలయ ప్రతిష్టను నీరుగార్చేలా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.ఆలయ అధికారులు తమకు నచ్చినట్లుగా నడుచుకోవాలని లేనిపక్షంలో వేరే అధికారిని ఇక్కడికి రప్పించుకుంటామని ఓ వర్గం లీడర్లు పావులు కదుపుతుండగా మరో వర్గం లీడర్లు చిన్న అంశాలను పెద్దగా ఎలా చేద్దామా అనే కోణంలో కుయుక్తులు పన్నుతున్నట్లుగా వ్యవహరిస్తున్నారని అక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు.ఏదేమైనా ఆ కాళేశ్వరుడి సన్నిధిలో రాజకీయాలు తగవని స్వామి వారి ప్రతిష్టను భంగం కల్గించేలా వ్యవహరించే వ్యక్తులపై పార్టీలకతీతంగా ఖండించాలని భక్తులు కోరుతున్నారు..

### సమాచారం లేకుండానే షూటింగ్

కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం గర్భగుడిలో తమకు ఎలాంటి సమాచారం లేకుండానే షూటింగ్ జరుపుకున్నారని ఆలయ ఈవో మారుతి ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు.తామంతా సరస్వతి పుష్క రాలకై బళ్లారిలోని శృంగేరి పీఠాధిపతులను ఆహ్వానించడానికి వెళ్లగా సాంగ్ షూట్ టీం వాళ్ళు ఫోన్ చేశారని గోదావరి తీర ప్రాంతంలోనే షూటింగ్ జరుపుకోవడానికి అనుమతులు ఇచ్చినట్లుగా తెలిపారు.ఆలయ తలుపులు మూసి షూటింగ్ చేయలేదని మా నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గర్భగుడిలో షూట్ చేయడం నిషేదమన్నారు.ఈ నేపథ్యంలో అవకాశం కల్పించిన అర్చకులు రామకృష్ణ కు నోటీసులు ఇచ్చినట్లుగా ఈవో మారుతి పేర్కొన్నారు.

## గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లొద్దు

### భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే



అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని, వివిధ వస్తువులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేస్తున్నారని,ప్రజలు గొలుసుకట్టు వ్యాపారాలను నమ్మొద్దని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే.. అది మోసమని గ్రహించాలని సూచించారు. ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు వెళ్లొద్దని, సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 గానీ జిల్లా సైబర్ సెల్ వాట్సప్ నెంబర్ +9187126 58154 కు గానీ, పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.



## గ్రామ సభకు పోలీస్ బాస్

- 22వ డివిజన్లో ఏర్పాట్లు పరిశీలించిన సీపీ అంబర్ కిషోర్ ఝా
- బందోబస్తుపై పోలీసులకు దిశానిర్దేశం

అక్షర దర్బార్, వరంగల్ : రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి నేటి నుంచి ప్రభుత్వం మరోసారి దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఈనెల 26 నుంచి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించే నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం నేటి నుండి గ్రామ సభలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా నగరంలో పలు డివిజన్ల పరిధిలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామ సభలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరయ్యారు. 22వ డివిజన్లో నిర్వహించిన గ్రామ సభకు సీపీ హాజరై పోలీస్ బందోబస్తుతో పాటు సభ ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులతోపాటు ఏసీపీ నందిరాం నాయక్, మట్టెవాడ సీఐ గోపి పాల్గొన్నారు.

### వృద్ధురాలి యోగ క్షేమాలపై ఆరా

వరంగల్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న గ్రామ సభకు హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజల విజ్ఞప్తులు స్వీకరించిన అనంతరం తిరిగి వెళ్లే క్రమంలో ఓ వృద్ధురాలు ఎదురైంది. దీంతో సీపీ కొద్దిసేపు ఆగి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తనకు పింఛన్ రావడం లేదని వాపోవడంతో స్పందించిన సీపీ సంబంధిత అధికారుల దృష్టికి వృద్ధురాలి సమస్యను తీసుకువెళ్ళారు.

## పోలీస్ జాగిలానికి చిక్కిన

# గంజాయి బ్యాగ్

- కాజీపేట రైల్వేస్టేషన్ లో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం తనిఖీలు
- నాలుగు కిలోల గంజాయి పట్టివేత



గంజాయిని పట్టుకున్న జాగిలంతో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం సభ్యులు

అక్షరదర్బార్, కాజీపేట : కాజీపేట రైల్వే స్టేషన్లో అక్రమంగా తరలించేందుకు రహస్య ప్రదేశంలో సిద్ధంగా ఉంచిన నాలుగు కిలోల గంజాయి బ్యాగ్ మంగళవారం పోలీస్ జాగిలానికి చిక్కింది. వివరాల్లోకి వెళితే కాజీపేట రైల్వే స్టేషన్ నుండి పెద్ద మొత్తంలో గంజాయి తరలిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీంకు సమాచారం అందింది. యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలాలతో కాజీపేట రైల్వే స్టేషన్లో ప్రయాణికులతో పాటు పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఫ్లాట్ ఫారం 1 చివర రహస్యంగా భద్రపర్చిన బ్యాగ్ వద్ద జాగిలం అరవడంతో అప్రమత్తమైన పోలీసులు బ్యాగ్‌ను తెరిచి చూడగా అందులో నాలుగు కిలోల గంజాయిని గుర్తించారు. తనిఖీల్లో ఇన్ స్పెక్టర్ సురేష్, ఆర్ఐ శివకేశవులు, ఆర్ఎస్ఐలు పూర్ణ, మనోజ్, నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మంగళవారం
21.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# ప్రైవేటు సైన్యం

## రూపాలపల్లిలో ఆమ్దాని రుబాబు!

- అత్యంత నమ్మకస్తులతో ఓ టీము నిర్మాణం. ఆ బృందానికి ఎన్ ఫోర్స్ మెంట్ బాధ్యతలు
- టీముకు ఓ కారు. ఇందులో సభ్యులుగా హోంగార్డు, అసిస్టెంట్, డ్రైవర్.
- కలెక్షన్ కోసం పక్కాగా ప్లాన్ ఏ, ప్లాన్ బీ విధానాల అమలు
- నెలవారి ఫిక్స్ డ్ అమౌంట్ కు అంగీకరించని లారీల ఓనర్లపై ప్లాన్ బీ ప్రయోగం
- వసూళ్లకు కేరాఫ్ గా పెట్రోల్ బంక్ లు, కిరాణ షాపులు, హోటళ్లు
- కరప్షన్ లో ఏసీబీకి సవాల్ అనే రీతిలో ఆమ్దాని పాలసీ

అక్షరదర్బార్, వరంగల్ : రవాణా శాఖలో తన ప్రత్యేక తను చాటుతున్న ఆయన కలెక్షన్ల కోసం ఓ ప్రై'వేటు' సైన్యం నిర్మించుకున్నారు. అత్యంత నమ్మకస్తులతో ఏర్పాటు చేసుకున్న ఈ టీముకు స్పెషల్ గా ఎన్ ఫోర్స్ మెంట్ బాధ్యతలు అప్పగించారు. వసూళ్లలో టార్గెట్ ను అధిగమించటానికి ప్లాన్ ఏ, ప్లాన్ బీ పద్దతులను అవలం బించాలని చెప్పారు. ఇందుకోసం ఈ టీముకు ఓ కారు సమకూర్చారు. టీములో హోంగార్డు ఒక సభ్యుడు. మరొకరు ఆమ్దాని అసిస్టెంట్. ఇంకొకరు డ్రైవర్. ఇలా కొందరితో కూడిన ఆమ్దాని టీము జిల్లాలో రహదారులపై కలెక్షన్ లక్ష్యంగా పనిచేస్తుంది. ప్లాన్ ఏ లో భాగంగా టీము ముందుగా ఇసుక రవాణా చేస్తున్న లారీల యజ మానులతో నెలవారీ మామూళ్ల కోసం చర్చలు జరుపు తుంది. అవగాహన కుదిరితే సదరు యజమానుల నుంచి నెల నెల ఫిక్స్ డ్ అమౌంట్ వసూలు చేస్తుంది. నెలవారి మామూలు ఇవ్వటానికి అంగీకరించని ఓనర్లపై ప్లాన్ బీ ప్రయోగిస్తుంది. ఆ ఓనర్ల లారీలను ఇసుకతో వెళ్తున్నప్పుడు జిల్లాలో ఆపి ఆమ్దాని కోర్టులోకి పంపిస్తుంది. ఇంకేముంది డీల్ కుదిరితే ఒక నెలలో వచ్చే మామూలును ఆయన ఒకే రోజు వసూలు చేసి కేసు లేకుండా వదిలేస్తూ తన నుంచి ఎవరు తప్పించుకోలేరని చెబుతున్నారు. కరప్షన్ లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి సవాల్ లా తన విధానాలను అనుసరిస్తున్న ఈయన వసూళ్లు తాజాగా పెట్రోల్ బంక్ లు, కిరాణా షాపులు, చిన్న చిన్న హోటళ్లు కేరాఫ్ గా జరుగుతున్నట్లు తెలిసింది.

### - రూ.5500... రూ.3400

ఆమ్దాని పనిచేస్తున్న జిల్లా మీదుగా ఇసుక రవాణా చేసే లారీలు నిత్యం పెద్ద మొత్తంలో వెళ్తుంటాయి. సీజన్ లో ప్రతిరోజు సుమారు కొన్ని వందల లారీలు ఇసుకతో ఇక్కడి నుంచి వెళ్తాయని సమాచారం. అయితే ఈ లారీల్లో లోకల్, నాన్ లోకల్ లారీలు ఉంటాయని తెలిసింది. ఆమ్దాని సామ్రాజ్యంలో ఎన్ ఫోర్స్ మెంట్ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రై'వేటు' సైన్యం జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులపై తమ నెట్ వర్క్ ను ఏర్పాటు చేసుకుంది. ఈ క్రమంలో ఇసుక రవాణా చేసే లారీల యజయనులతో ముందుగానే చర్చలు జరుపుతుంది. ఫలితంగా హైదరాబాద్ ప్రాంతానికి చెందిన లారీల ఓనర్లు నెల నెల ఒక్కో లారీకి రూ.5500 చొప్పున ఇచ్చేందుకు అంగీకరించి అమలు చేస్తున్నట్లు తెలిసింది. ఇక లోకల్, పరిసర జిల్లాల లారీల ఓనర్లు ఒక్కో లారీ ద్వారా రూ.3400 ప్రతినెల ఇచ్చేందుకు ఒప్పుకొని చెల్లిస్తున్నట్లు సమాచారం. ఇలా దాదాపు వందల లారీల ద్వారా నెలా మామూళ్ల రూపంలో ఆమ్దానికి అక్షరాల రూ.లక్షలు జమ అవుతున్నట్లు తెలిసింది. ఈ కలెక్షన్ కొన్ని లారీల ఓనర్లలో ఒకరు ముందుండి నెలా వసూలు చేసి ఆమ్దాని టీము చెప్పిన జిల్లాలోని కొన్ని పెట్రోల్ బంకులు, కిరాణ షాపులు, చిన్న చిన్న హోటల్స్ వద్ద నగదును సమర్పిస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లోని ప్రధాన రహదారులపై ఉన్న కొన్ని టీ కొట్టులను కూడా ఆమ్దాని వాడుతున్నట్లు తెలిసింది. గతంలో ఫోన్ పే ద్వారా సాగిన కలెక్షన్ ఏసీబీకి దొరకవద్దని ఇటీవలి కాలంగా నగదు రూపంలో పెట్రోల్ బంకులు, హోటల్స్, కిరాణ షాపులు, టీ కొట్టులు కేంద్రంగా నడిపిస్తున్నట్లు సమాచారం.

### అంగీకరించకపోతే..

నెలవారి ఫిక్స్ డ్ అమౌంట్ ఇవ్వటానికి అంగీకరించని ఇసుక లారీల ఓనర్లకు ఆమ్దాని టీము చుక్కలు చూపెడుతున్నట్లు తెలిసింది. కాపు కాసి తమ నెట్ వర్క్ సహాయంతో వెంబడించి మరీ తమతో అవగాహన కుదుర్చుకోని ఓనర్ల ఇసుక లారీలను తనిఖీల పేరుతో ఆపి తమ ఆమ్దానికి అప్పగిస్తుంది. ఇక ఆమ్దాని ఓవర్ లోడ్ లేదా ఇతర కారణాలతో కేసు నమోదు చేస్తామని చెప్పి చివరకు నెలవారీ ఫిక్స్ డ్ మామూలుకు తగ్గకుండా కలెక్షన్ చేసుకుని వదిలేస్తున్నట్లు సమాచారం. ఇలా ప్లాన్ ఏ, ప్లాన్ బీ పద్ధతుల ద్వారా ఆమ్దాని వసూళ్ల దందా అరాచకాన్ని తలపిస్తుందనే టాక్ వినబడుతుంది. ఆయన కలెక్షన్ల తీరు పై ప్రభుత్వ నిఘా విభాగాలు లోతుగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

రేపటి సంచికలో మరిన్ని వివరాలు.

# ఆసిమ్ ఇక్బాల్ కు డాక్టరేట్..



అక్షరదర్బార్, హన్మకొండ : కేయూసీ ఈఅండ్టీ అసిస్టెంట్ ఈసీఈ ప్రొఫెసర్ ఎండీ ఆసిమ్ ఇక్బాల్ తమిళన◌ాడులోని చిదంబరం అన్నామలై విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్డీ పొందారు. హైబ్రిడ్ ఆప్టిమైజేషన్ ఉపయోగించి స్పీచ్ సిగ్నల్ విశ్లేషణ, రియల్ టైం ఆస్మా డిసీజ్ డిటెన్షన్ అప్లికేషన్ కోసం డీప్ లెర్నింగ్ టెక్నిక్ అనే అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ కే దేవరాజన్ పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తిచేశారు. ఈసందర్భంగా ఆసిమ్ ఇక్బాల్ ను అధ్యాపకులు, స్నేహితులు అభినందించారు.



# 20 లీటర్ల గుడుంబా స్వాధీనం

అక్షర దర్బార్, శాయంపేట కుటుంబ స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ సీఐ పి. తాతాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గట్లకానపర్తి గ్రామానికి చెందిన మోరే మదినమ్మ అరెస్టు చేసి గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సులోచన కానిస్టేబుల్స్ పాల్గొన్నారు

# అత్యాశకు పోయి మోసపోవద్దు



- సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కొద్దు
- 1930 టోల్ ఫ్రీ నంబర్ ను వినియోగించుకోవాలి
- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలకు పాల్పడతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. సైబర్ నేరగాళ్ళు కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో పాటు పిరమిడ్ లాంటి స్కీంల ద్వారా డబ్బును దోచేస్తున్నారన్నారు. సామాజిక మాద్యమాలు, మెయిల్స్ , ఇతర ప్రచార సాధనాల ద్వారా ఆకర్షించే రీతిలో ఇచ్చే ప్రకటనలకు ప్రజలు మోసపోవద్దని, తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్కుగాని లేదా https://www.cyber-crime.gov.in అనే వెబ్సైట్లో కానీ పీఎస్ లో ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు.

# భూమి లేని నిరుపేదలను గుర్తించండి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

అక్షర దర్బార్,శాయంపేట : భూమిలేని నిరుపేదలను గుర్తించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని మాందారి పేట గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల అమలు కోసం ఈ నెల 16 నుంచి 20 వరకు దరఖాస్తులు స్వీకరించి 21 నుంచి 24 వరకు అన్ని గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని నిరుపేదలు జాబ్ కార్డు ఉన్నవారందరికీ నెలకు రూ.1000 చొప్పున సంవత్సరానికి రూ.12 వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. అర్హులు ఎవరైనా పేరు రాకుంటే గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లచక్రపాణి, కాంగ్రెస్ నాయకులు చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర